


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శనివారం 03-08-2024 సంపుటి : 06 సంచిక : 316 పేజీలు : 8 వెల : రూ 3-00

# మహిళా-శిశు సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



## ఏడాదిలో ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని అధికారులకు సూచన

అమరావతి,పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశుమరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని...అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయిని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దృష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని...వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.

# నీట్-యుజి 2024పై సుప్రీంకోర్టు తీర్పు




న్యూఢిల్లీ: పరీక్షా విధానంలోని లోపాలను నిపుణుల కమిటీ తప్పక సరిదిద్దాలని సుప్రీంకోర్టు పేర్కొంది. నీట్-యుజి 2024 పరీక్షకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లేదా ఎన్ టిఏ చేసిన అవకతవకలను తప్పక నివారించాలని ఆగస్టు 2( శుక్రవారం) సుప్రీంకోర్టు పేర్కొంది. జాతీయ పరీక్షలో ఇటువంటి "ఫ్లిప్-ఫ్లాప్‌లు" విద్యార్థుల ప్రయోజనాలకు ఉపయోగపడవని పేర్కొంది. పేపర్ ఆరోపణలు మరియు పరీక్షలో ఇతర అవకతవకలపై తీవ్ర వివాదం ఉన్నప్పటికీ, 2024 నీట్-యుజి మెడికల్ ప్రవేశ పరీక్షను రద్దు చేయకపోవడానికి కారణాలతో కూడిన తీర్పును సుప్రీం కోర్టు ప్రకటిస్తోంది.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ



అమరావతి : ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును వైసీపీ అధిష్టానం ఖరారు చేసింది. పార్టీ నేతల అభిప్రాయం మేరకు బొత్సను ఎంపిక చేశామని పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా వైసీపీ తరఫున పోటీ చేసి గెలిచిన వంశీకృష్ణ శ్రీనివాస్ ఎన్నికలకు ముందు వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలోచేరారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడ్డ ఆయనపై వైసీపీ అధిష్టానం ఫిర్యాదుతో మండలి చైర్మన్ ఆయనపై అనర్హత వేటు వేశారు. దీంతో ఇక్కడ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయ్యింది.ఆగస్టు 6న ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల, అదేరోజు నుంచి నామినేషన్లు స్వీకరణ, ఆగస్టు 13 వరకు నామినేషన్లకు ఆఖరు గడువు,14న పరిశీలన,16నఉపసంహరణ ప్రక్రియఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపఎన్నిక, సెప్టెంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు, సెప్టెంబరు 6న ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని అన్నారు.ఉమ్మడి విశాఖపట్నం ఉమ్మడి జిల్లా పరిధిలోని విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ సభ్యులు కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు

# విశాఖ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బెదిరింపులను ధీటుగా ఎదుర్కోవాలి : వైఎస్ జగన్



అమరావతిఆగస్టు 02.) : ఉమ్మడి విశాఖపట్నం స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ బెదిరిం పులకు పాల్పడే అవకాశముందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అ న్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాల యంలో ఉమ్మడి విశాఖ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికల్లోనూ మెజారిటీ లేకపోయినా ప్రలోభాలు, బెదిరింపులు, కుట్రలతో గెలిచేందుకు చేసే ప్రయత్నాలను ధీటుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.విశాఖ జిల్లాలో వైసీపీకి భారీ మెజార్టీ ఉందని పేర్కొన్నారు. గెలువలేమని తెలిసినా కూడా చంద్రబాబు(అప్త్రజీనిటతీజీఏజీఏబీ) అభ్యర్థిని నిలబెడుతారని అన్నారు. పార్టీ నాయకుల అభిప్రాయాల మేరకు వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ (ఃనీబిబజీ ాజీబిఏజీనిజీతీజీఏజీనిజీ) పేరును ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. అభ్యర్థి గెలుపు కోసం పార్టీ నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని సూచించారు.వైసీపీకి చెందిన విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడ్డ ఆయనపై వైసీపీ అధిష్టానం ఫిర్యాదుతో మండలి చైర్మన్ ఆయనపై అనర్హత వేటు వేశారు. దీంతో ఇక్కడ ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుంది.ఆగస్టు 6న ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదల, అదేరోజు నుంచి నామినేషన్లు స్వీకరణ, ఆగస్టు 13 వరకు నామినేషన్లకు ఆఖరు గడువు , 14న పరిశీలన, 16న ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల అధికారులు వివరించారు. ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపఎన్నిక, సెప్టెంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని వివరించారు.ఉమ్మడి విశాఖపట్నం ఉమ్మడి జిల్లా పరిధిలోని విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ సభ్యులు కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు

# రాష్ట్రపతి అధ్యక్షతన గవర్నర్ల సదస్సు ప్రారంభం



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన గవర్నర్ల సదస్సు ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్రపతి భవన్‌లో ముర్ము శుక్రవారం ప్రారంభించారు. ఈ గవర్నర్ల సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా (ంఏతిబి ాాష్ట్రజీష్ట్ర) హాజరయ్యారు. పలువురు కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల గవర్నర్లు ఈ సదస్సుకు హాజరయ్యారు.ఈ సదస్సులో కీలక నిర్ణయాలపై చర్చ ఉంటుంది. దేశంలోని పలు కీలక అంశాలపై రెండు రోజులపాటు చర్చలు జరగనున్నాయి. నూతన నేర, న్యాయ చట్టాలు, ఉన్నత విద్యలో సంస్కరణలు, గిరిజన ప్రాంతాల అభివద్ధి , వెనుకబడిన జిల్లాలు- సరిహద్దు ప్రాంతాల అభివృద్ధిలో గవర్నర్ల పాత్రపై వంటి ప్రధాన అంశాలపై చర్చ ఉంటుందని తెలిసింది. ఇక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టాక ముర్ము పాల్గొంటున్న మొదటి గవర్నర్ల సదస్సు ఇదేకావడం విశేషం.

# పింఛన్ డబ్బులతో పరారైన ఉద్యోగి సస్పెన్షన్, అరెస్ట్

## జిల్లా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02-పింఛన్ సొమ్ముతో పరారైన వెంగళంపల్లి సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ పవన్ కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్యాపిలి మండలం వెంగళంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పథకం కింద 50 మంది పెన్షన్ దారులకు పంపిణీ చేయవలసిన . 2,23,500 లతో పరారైన సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ పవన్ కుమార్ ను సస్పెండ్ చేయడంతో చేసినట్లు ఆమె తెలిపారు. సంబంధిత మొత్తాన్ని తల్లితండ్రులను పిలిపించి వసూళ్లు చేయడం జరిగిందన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో పాటు రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి బాధ్యతారహితంగా ప్రవర్తించడం సమంజసం కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే తీవ్ర కట్టిన చర్యలు తీసుకుంటామని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో బిందు సేద్యం నిర్వీర్యం : ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి : ఏపీలో ఐదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. కేంద్రం నుంచే వచ్చే నిధులను మళ్లించి బిందు సేద్యాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. శుక్రవారం వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు.రైతుల పట్ల తీవ్ర కక్షపూరితంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. బిందు సేద్యానికి కావల్సిన పనిముట్లకు తక్షణమే రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వైసీపీ (జఅఖ) పాలనలో రూ. 1167 కోట్ల బకాయిలు పెట్టిందని విమర్శించారు. దేశంలోనే అన్నపూర్ణ రాష్ట్రంగా వెలుగొందిన ఆంధ్రప్రదేశ్‌ను చివరిస్థానంలోకి తీసుకెళ్లారని ఆరోపించారు.

# వయనాడ్‌లో వందకు పైగా ఇండ్లు నిర్మిస్తాం : బాధితులకు రాహుల్ గాంధీ భరోసా



వయనాడ్ఆగస్టు 02 జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఉదంతంలో ఇప్పటివరకూ 300 మందికి పైగా మరణించారు. వయనాడ్ ఘటన హృదయ విదారక మని లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. తాను నిన్నటి నుంచి వయనాడ్‌లోనే ఉన్నాన ని, ఇది భయానక విషాద ఘటన అని తాము ఇక్కడ అధికారులతో సమావే శమై పరిస్థితి సమీక్షిస్తున్నామని చెప్పా రు. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎంత కు చేరవచ్చు, దెబ్బ తిన్న గృహాల వివరా లు, నష్టాన్ని తగ్గించేందుకు, సహాయ పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయడంపై తమ వ్యూహాన్ని అధికారులు తమకు వివరించారని రాహుల్ తెలిపారు.తాము ఎలాంటి సా యం చేసేందుకైనా వెనుకాడమని,ఇక్కడే ఉండి సహాయ కార్యక్రమాలనువ ర్యవే క్షిస్తామని వివరించామని చెప్పా రు. కాంగ్రెస్ కుటుంబం ఇక్కడ 100 కుపైగా ఇండ్లను బాధితు లకు నిర్మించి ఇస్తుందని, ఇది బాధితులకు తాము ఇస్తున్న భరోసా అనిరాహుల్ గాంధీ తెలిపారు. ఇంతటివిషాదాన్నికేరళ ముందెన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర సీఎంతో కలిసి కేంద్ర ఇది భిన్నమైన విషాదమని దీని నుంచి బయటపడేందుకు వినూత్న వ్యూహంతో ప్రణాళికా బద్ధంగా బాధిత కుటుంబాలను, స్థానికులను కలిశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

# సంపాదకీయం

శనివారం 03-08-2024

## వర్గీకరణ తీర్పు... నెక్స్ట్ ఏంటీ

ఎస్సీ, ఎస్టీలను వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందా అనే అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. దీనిపై 23 పిటిషన్లు దాఖలు కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో సీజేఐ నేతృత్వంలో రాజ్యాంగ ధర్మాసనం మూడు రోజులు సుదీర్ఘ వాదనలు విన్నది. విచారణ పూర్తి చేసింది ఎట్టకేలకు తీర్పు వెలువరించింది. వర్గీకరణ అంశం చాలా ఏళ్లుగా డిమాండ్ ఉంది.. న్యాయస్థానంలోనూ పెండింగ్‌లో ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటమే జరుగుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో ఏర్పాటు చేసిన సభలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈమేరకు సుప్రీకోర్టుకు కేంద్రం తరఫున విన్నవిస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణను న్యాయమైన డిమాండ్‌గా పేర్కొన్నారు. దీంతో ఎన్నికల్లో మాదిగ సామాజికవర్గం మద్దతు బీజేపీకే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ పిలుపునిచ్చారు. అసెంబ్లీతోపాటు, లోక్‌సభ ఎన్నికల్లోనూ మాదిగలు బీజేపీకి అనుకూలంగా ఓటువేశారు. హైదరాబాద్ సభలో చెప్పినట్లుగానే మోదీ వర్గీకరణపై నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీం కోర్టు కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం గమనార్హం. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తరగతుల్లో (ఎస్టీ) వర్గీకరణ అంశంపై ఏడుగురు సభ్యుల సుప్రీం కోర్టు ధర్మాసనం సుదీర్ఘ విచారణ తర్వాత సంచలనమైన తీర్పు వెల్లడించింది. 6?1 తేడాతో వర్గీకరణను సమర్థించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాదనలు పూర్తి చేసిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా గురువారం తీర్పు వెల్లడించింది. వర్గీకరణ సమంజసమేనని స్పష్టం చేసింది. అయితే, ధర్మాసనంలోని జస్టిస్ బేలా త్రివేది మాత్రం వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పు రాశారు. ఉప?వర్గీకరణ సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉంటే.. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందని సీజేఐ జస్టిస్ డీవై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దవిందర్ సింగ్ కేసులో తొలుత ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. 2020లో దీనిని విస్తృత ధర్మాసనానికి నివేదించింది. వర్గీకరణ అనుమతించదగినది కాదని ఈవీ చిన్నయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో కో?ఆర్డినేట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫిబ్రవరిలో మూడు రోజులు వరుసగా విచారణ పూర్తిచేసి.. తీర్పు వాయిదా వేసింది.ఇక తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తోంది. రెండు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. వీటిలో మాల, మాదిగ ప్రధానమైనవి. ఎస్సీల్లో మాల సామాజికవర్గానికి చెందినవాళ్లు సామాజికంగా, విద్యాపరంగా ముందజంలో ఉన్నారు. వారి జనాభా మాదిగలతో పోలిస్తే, చాలా తక్కువ. అయినా ఎస్సీ రిజర్వేషన్లన్నీ వారే అనుభవిస్తున్నారంటూ మాదిగ, దాని ఉప కులాలు ఆరోపిస్తున్నాయి.ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం 1965లో లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వం లోకూర్ కమిషన్‌ను నియమించింది. కమిషన్ నివేదిక మాదిగలు అన్యాయానికి గురవుతున్నట్లు తెలిపింది. 1996 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాలు ప్రారంభించింది. దీంతో నాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ వేసింది. ఈ కమిషన్ నివేదిక ప్రకారం.. 2002లో నాటి ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించింది. మొత్తం 15 శాతంలో మాదిగ దాని ఉప కులాలకు 7 శాతం, మాల, దాని ఉప కులాలకు 6 శాతం, ఇతర కులాలకు 2 శాతం వర్గీకరించి అమలు చేసింది.అయితే ఎస్సీ వర్గీకరణ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ రిజర్వేషన్లు కాస్తా రద్దయ్యాయి. 2008 లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వర్గీకరణపై అధ్యయనం చేయడానికి ఉషా మెహ్రా కమిషన్ వేసింది. ఆ కమిషన్ నివేదిక ప్రకారం కూడా ఎస్సీల్లో మాదిగలు వెనుకబడి ఉన్నారని తేల్చింది. . విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని పేర్కొన్న చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. కాగా.. సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు.ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని మందకృష్ణ పేర్కొన్నారు. అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ చేసేలా చూసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలంటూ పేర్కొన్నారు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నామని.. రిజర్వేషన్ సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుందని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యమని పేర్కొన్న మందకృష్ణ.. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాడ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లను సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీనోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు..

# పీఆర్సీ ఎప్పుడు...

హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభుత్వం ఉపాధ్యాయ, ఇతర ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌కు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ మాజీ మంత్రి బీఆర్ ఎమ్మెల్యే హరీష్‌రావు లేఖాస్త్రం సంధించారు. ఇప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులను సులభతరం చేసింది తమ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రమోషన్స్ పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగులతో సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. అంతకంటే ముందే ఈ సమస్యలపై స్పందించాలని హరీష్ డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన పిఆర్సీ కంటే గొప్పది ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కర్ణాటకలో కొత్త పిఆర్సీ ఇప్పటికే అమలులోకి వచ్చింది, తెలంగాణలో మెరుగైన పిఆర్సి ఎప్పటి నుంచి అమలుచేస్తారో చెప్పాలని హరీష్ ప్రశ్నించారు. "మీరు మీ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీసం పెండింగ్‌లో ఉన్న 4 డిఎలు ఎప్పుడు ఇస్తారో చెబితే అందరూ సంతోషిస్తారు. న్యూ పెన్షన్ స్కీం స్థానంలో ఓల్డ్ పెన్షన్ స్కీం తీసుకు వస్తామన్నారు. ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందో సభలో ప్రకటించాలి" అని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని మాట ఇచ్చారు. 8 నెలలు అయినా ఆ ఊసేలేదు. వారి సమస్యను ఎప్పుడు తీరుస్తారో స్పష్టం చేయాలి. పాఠశాలలకు స్వావెంజర్లను అనుమతిస్తామన్న మీ హామీని ఎప్పుడు కార్యరూపంలోకి వస్తుందో చెప్పండి. పాఠశాలలకు ఉచిత విద్యుత్‌తోపాటు మరికొన్ని సమస్యలు ఉన్నాయి వాటిని పరిష్కరించాల్సి." అని తన లేఖలో పేర్కొన్నారు హరీష్‌రావు. బదిలీ అయ్యి ఇప్పటివరకూ ఆ బడిలో చేరని ఎస్.జి.టి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు హరీష్. బదిలీలతో ఖాళీ అయిన పాఠశాలలో అవసరమైన మేరకు విద్యావాలంటీర్లను నియమించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేఖలో తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల వేతనాలు కూడా పెంచుతామి చెప్పారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట ఇచ్చే టిఫిన్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రమోషన్ వచ్చిన ఉద్యోగ ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడబోతున్న సీఎం పై సమస్యలకు పరిష్కారాన్ని చూపించాలి అన్నారు హరీష్. అదే టైంలో ఇప్పుడు తమవిగా చెప్పుకుంటున్న కొన్ని అంశాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలని గుర్తు చేశారు. 10,468 పండిత, పి.యిటి పోస్టుల అప్ గ్రేడేషన్‌కు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే అన్ని రకాల అనుమతులు ఇచ్చిందన్నారు. సర్వీసురూల్స్ 11, 12 మార్చామని కొత్తగా 2,3, 9,10 జి.ఓలు తీసుకొచ్చామన్నారు. 2023 సెప్టెంబర్ 18 నాడు కాళేశ్వరం జోన్ 1లో 1050 గజిటెడ్ ప్రధానోపాధ్యాయ ప్రమోషన్లు ఇచ్చామన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 10,000 ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేశామన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయుల పదోన్నతులకు, బదిలీలకు కూడా గతప్రభుత్వమే లాంఛనాలు పూర్తిచేసిందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం మొదటి దఫా 43 శాతం, రెండోసారి 30 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామన్నారు. కరోనాతో కష్టాల్లో ఉన్నప్పటికీ 30 శాతం పి.ఆర్.సి ప్రకటించామని తెలియజేశారు.

## నూతన చట్టాలతో మహిళలకు మరింత రక్షణ..

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

సిద్దిపేట ఆగస్టు 2, )మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే. మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి..ర్యాగింగ్, ఈవిటీజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి. మౌనం వీడితే మహిళా గెలిచినట్లే మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసు కమిషనర్ డాక్టర్ అనురాధ అన్నారు. సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసాజిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా.. ఈవిటీజర్స్ 15 మందిని పట్టుకొని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.15 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగిందిహాట్స్పాట్ 32షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 121 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 25 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూల్లో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఈవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.మహిళా పోలీస్ స్టేషన్, స్నేహిత మహిళా కౌన్సిలింగ్ సెంటర్, భరోసా సెంటర్, కు కౌన్సిలింగ్ గురించి వచ్చే మహిళల ఉపాధి లేనివారికి ఉపాధి కలిగించడం గురించి పోలీస్ కమిషనర్ మేడం గారు ఆసక్తిగల 52 మంది మహిళలకు సిద్దిపేట పట్టణం కోటిలింగాల టెంపుల్ ఆవరణలో ఉన్న ఆంధ్ర బ్యాంక్ వారి యొక్క సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రంలో ఎంబ్రాయిడింగ్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వాటిపై శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు.జూలై 1 నుండి భారత దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలు చేయడం జరుగుతుంది సంబంధిత బాధితులకు మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుంటున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపోర్ట్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు


## దేశాన్ని ముక్కలు చేయడమే కాంగ్రెస్ విధానం
## : రాహుల్ వ్యాఖ్యలపై కంగనా రనౌత్ ఫైర్

న్యూఢిల్లీ: తనపై దాడులకు ఈడీ సిద్ధమవుతున్నదని, లోక్‌సభలో తాను చేసిన చక్రవ్యూహం ప్రసంగం కొందరికి నచ్చలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. రాహుల్ గాంధీ వ్యాఖ్యల నేపథ్యంలో విపక్షాలు ఆయనకు బాసటగా నిలిచాయి. తాము రాహుల్ వెన్నంటి నిలుస్తామని సంఘీభావం ప్రకటించాయి. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ, బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ విరుచుకుపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలు అర్ధరహితమని ఆమె పేర్కొన్నారు.రాహుల్ గురించి ఏం చెప్పగలం..ఆయన అర్థం పర్థం లేని మాటలపై ఏం మాట్లాడతం..నాకైతే ఆయన ఏమన్నారో అర్థం కాలేదని కంగనా వ్యాఖ్యానించారు. దేశం గురించి రాహుల్ మాట్లాడిన మాటలు సరైనవి కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు తాము లాభపడేం దుకు దేశాన్ని ముక్కలుగా విభజిస్తా రని, వారి మనస్తత్వం అదేనని అనురాగ్ ఠాకూర్ చెప్పిన మాటలను కంగనా రనౌత్ ఈ సందర్భంగా




ప్రస్తావించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హయాం నుంచే ఇలా జరుగుతున్నదని ఆమె ఆరోపించారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం విపక్ష నేతలపై కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలను ఉసిగొల్పి దాడులు చేయిస్తోందని, ఈ బెదిరింపులకు రాహుల్ గాంధీ భయపడరని కాంగ్రెస్ నేత మాణికం ఠాగూర్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ మోదీ సర్కార్ లక్ష్యంగా చక్రవ్యూహం వ్యాఖ్యలతో విరుచుకుపడిన క్రమంలో రాహుల్‌పై దాడికి తెగబడాలని ప్రభుత్వం భావిస్తోందని ఆరోపించారు. మోదీ, బీజేపీ ప్రభుత్వం తొలి పదేండ్లలో ఈడీ, సీబీఐ, ఐటీని దుర్వినియోగం చేసి విపక్ష నేతల ప్రతిష్టను మంటగలిపేందుకు ప్రయత్నించడం అందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రజలు బీజేపీని పక్కనపెట్టి మెజారిటీ తగ్గించారని, 303 సీట్ల నుంచి కాషాయ పార్టీ సంఖ్యా బలం 240కి పడిపోయిందని గుర్తుచేశారు. టీడీపీ, జేడీ(యూ) మద్దతుతో వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. మోదీ సారధ్యంలోని ప్రస్తుత ప్రభుత్వం బలహీనమైనదని, మోదీ బలహీన ప్రధాని అన్నది అందరికీ తెలిసిందేనని తెలిపారు.

## వెంచర్లో దారుణ హత్య



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02-నంద్యాల జిల్లా మసీదుపురం మెట్ట వద్ద ఉన్న వెంచర్లో శుక్రవారం పట్టణానికి చెందిన కవ్వా సాయి దారుణ హత్యకు గురయ్యారు . గతంలో నంద్యాలలో కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసులో మెయిన్ ముద్దాయిగా కవ్వా సాయి ఉన్నట్లు తెలుస్తోంది. భూమా అఖిల ప్రియ బాడీగార్డ్ నిఖిల్ హత్యయత్నం కేసులో కూడా ముద్దాయి గా ఉన్న కవ్వా సాయి ఉన్నట్లు చెబుతున్నారు .పాత గొడవల కారణంగా కవ్వాసాయిని హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.సంఘటన స్థలానికి చేరుకొని నమూనాలు సేకరిస్తున్న క్లూస్ టీం సిబ్బంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

కోరుట్ల, ఆగస్టు 2, ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి ఎదురుచూస్తున్న వర్గీకరణ ను సుప్రీంకోర్టు ఆమోదిస్తూ రాష్ట్రాలకు అధికారాలిస్తూ తీర్పునివ్వడం శుభ సూచకమన్నారు. సుప్రీం కోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం ఎన్నో ఏళ్ల నుండి వెనుకబడ్డ ఎస్సీ ఎస్టీ కులాల తో పాటు ఉపకులాలకు ఈ వర్గీకరణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పార్లమెంటులో ఈ వర్గీకరణ ఆమోదించాలని వారు కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సక్రమంగా జరగాలని అన్నారు. ఈ వర్గీకరణ రాజకీయ ,ఉద్యోగ, ఉపాధి రంగాల తో పాటు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో కూడా అమ్మలు అయ్యే విధంగా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చూడాలన్నారు. ఒక తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా వర్గీకరణ చట్టాన్ని ఉభయసభలలో పకడ్బందీగా అమలు అయ్యేలా చూడాలన్నారు. రాజకీయ స్వార్థాల కోసం ఎస్సీ ఎస్టీలను మళ్ళీ వెనుకబాటు తనం వైపు నెట్టాలని చూస్తే రానున్న రోజుల్లో ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య,బలిజ రాజారెడ్డి, బద్ది మురళి, ఉయ్యాల శోభన్ ,పసుల కృష్ణ ప్రసాద్ ,సామల వేణుగోపాల్, బోల్ల గంగాధర్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## మాదిగల ఉనికిని చాటిన సుప్రీం కోర్టు తీర్పు

**- అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన నాయకులు**

పెద్దపల్లి ఆగస్టు 2, మాదిగల ఉనికిని చాటిన సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకమని మాదిగ శక్తి అధ్యక్షుడు బొంకూరి సురేందర్ అన్నారు. శనివారం ఆయన మాజీ మంత్రి వర్యులు మోత్కుపల్లి నర్సింహులుతో కలిసి హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు ధర్మాసనానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.మాదిగలకు ఏ రాజకీయపార్టీ చేయలేని పని సుప్రీం కోర్టు చేసిందన్నారు. మొట్ట మొదట యెండ కల సాకారం అయిన వేళ, సుదీర్ఘంగా జరిగిన వర్గీకరణ సామాజిక ఉద్యమాలతో ఒక పక్క కృష్ణ మదిగ కృషి పట్టుదల మరోప్రక్క ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో వర్గీకరణకు మద్దతు గా మాజీ మంత్రి వర్యులు మోత్కుపల్లి నర్సింహులు చూపిన తెగువ గొప్పదన్నారు. ఇవన్నీ ఒక ఎత్తైతే హర్యానా, పంజాబ్ రాష్ట్రాలు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కేసును నడిపించిన తీరు, చంద్ర బాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి గా ఎబిసిడి వర్గీకరణకు చేయడం ఇవన్నీ కూడా ఈ రోజు సుప్రీం కోర్టు తీర్పు నకు దోహద పడ్డాయన్నారు . సుప్రీమ్ కోర్టు తీర్పు వల్ల ఎన్నో సంవత్సరాలుగా ఆర్ధికంగా,సామాజికంగా,రాజకీయంగా, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడిన మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అభివృద్ధి బాటలో నడిచేందుకు ఈ తీర్పు దోహద పడుతుందన్నారు. అసెంబ్లీలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సుప్రీమ్ కోర్టు తీర్పును గౌరవిస్తూ మాదిగల పక్షాన మాట్లాడిన ప్రతి మాట కట్టుబడి ఉండాలని వారికి మాదిగల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సురేందర్ మాదిగ అన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితం ఎస్సీ వర్గీకరణ....

**కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ**

ఖమ్మం ఆగస్టు 2, జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆ ధ్వర్యంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి , వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉంది అని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు . వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ జాతీయ అధ్యక్షులు వేముల బలరామాదిగ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ నాయకత్వంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆచరంలో రాష్ట్రవ్యాప్తంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు . గత 30 సంవత్సరాలుగా యావత్ మాదిగ జాతి చేసిన ఉద్యమానికి ఫలితం . అలాగే మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితంగా ఈరోజు ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కలిపించిందన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల మాదిగ , ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ , మధిర నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకయ్య బాబు మాదిగ , ఆలేరు నియోజకవర్గ నాయకులు జంగం వెంకయ్య మాదిగ గద్దల చంద్రయ్య రిటైర్డ్ ఎంపీడీవో సగ్గుర్తి వంశీ మాదిగ యువజన సంఘం నగర అధ్యక్షులు ఆటో యూనియన్ అధ్యక్షులు అన్ని పాక గురుమూర్తి మాదిగ , ఆటో యూనియన్ నగర అధ్యక్షులు పొట్టి వెంకటేష్ సుమన్ లక్ష్మణ్ రమేష్ , వెంకటేష్ మాదిగ రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ప్రహసనంగా మారిన ఉచిత ఇసుక

గుంటూరు, ఆగస్టు 2 ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లుగా ఇసుక విక్రయాల్లో అమలు చేసిన విధానాలతో నిర్మాణ రంగం కుదేలైంది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక విక్రయాలను నిలిపివేసి ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న 43 మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్టు ప్రకటించింది. ఈ పథకాన్ని ఆర్భాటంగా ప్రకటించినా ఆచరణలో జనాలకు మాత్రం ఏ మాత్రం ప్రయోజనం దక్కడం లేదు.

పట్టణాలు, నగరాల్లో ధరల్లో ఏమాత్రం వ్యత్యాసం రాలేదు. గత మే నుంచి ఒకే రకమైన ధరలు కొనసాగుతున్నాయి. ఏపీ ప్రభుత్వ పాలసీలో ఉన్న లోపభూయిష్టమైన విధానాలే దీనికి అసలు కారణంగా కనిపిస్తోంది. కృష్ణానదికి పొరుగున ఉన్న విజయవాడ వంటి నగరంలో నాలుగున్నర టన్నుల ట్రాక్టర్ ఖరీదు రూ.5వేలు పలుకుతోంది. ఆరు చక్రాల టిప్పర్ ఖరీదు రూ.15వేలుగా ఉంది. నగరంలోని చాలా ప్రాంతాలకు టిప్పర్లు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఇసుకను తప్పనిసరిగా ట్రాక్టర్లలో రవాణా చేయాల్సి వస్తోంది. ఫలితంగా వినియోగదారుడికి చేరే సరికి ఇసుక ఖరీదు భారీగా పెరిగిపోతోంది.ఐదేళ్లుగా ఆవురావురుమంటూ ఉన్న చోటామోటా నేతలు ప్రభుత్వం మారగానే ఇసుక రీచ్‌లను తమ గుప్పెట్లోకి తీసుకోవడంలో సఫలం అయ్యారు. గతంలో జేపీ వెంచర్స్ పేరిట డ్రామా నడిస్తే ప్రస్తుతం ఉచితం పేరుతో మరో డ్రామా నడుస్తోంది. ఏ నియోజక వర్గంలో ఇసుక రీచ్‌లు ఉంటే ఆ నియోజక వర్గ ప్రజాప్రతినిధులే ఇసుక విక్రయాలను శాసిస్తున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఇసుక విక్రయాల్లో వేలు పెట్టొద్దని చెబుతున్నా దానిని వినిపించుకునే స్థితిలో ఆ పార్టీ నాయకులు లేరు. ఐదేళ్లు కష్టపడ్డాం, ఇప్పుడు తమ వంతు వచ్చిందనే ఉద్దేశం చాలా చోట్ల కనిపిస్తోంది. గత వారం పది రోజులుగా కృష్ణాజిల్లాలో జరుగుతున్న ఘటనలే దీనికి అద్దం పడుతున్నాయి. జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల ప్రాంతాల్లో ఇసుక డంప్‌లను స్థానిక నాయకులు గుప్పెట్లో పెట్టుకున్నారు.ఏపీలో ప్రధానంగా కృష్ణ నది పరివాహక ప్రాంతంలో లభించే ఇసుకకు హైదరాబాద్ వరకు డిమాండ్ ఉంటుంది. జగ్గయ్యపేట నుంచి హైదరాబాద్‌కు తరలిపోయే ఇసుక లారీలకు లెక్క కూడా ఉండదు. వీటిని కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది.

లోడింగ్ అసలు సమస్య?

ఇసుక ధరలు తగ్గకపోవడానికి అసలు కారణం రీచ్‌లలో తగిన ఏర్పాట్లు లేకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఇసుక అమ్మకాలను నియంత్రించే ఏర్పాట్లు ఎక్కడా పక్కాగా జరగలేదు. మైనింగ్ శాఖ కూడా ప్రభుత్వ పెద్దల్ని మభ్య పెట్టడంలో విజయం సాధించింది.ఇసుక ఉచితం, ఎవరైనా తీసుకెళ్లొచ్చని చెప్పినా ఎవరికి వారు రీచ్‌లలో ఇసుకను తీసుకెళ్లే పరిస్థితులు ఉండవు. వినియోగదారుడు నేరుగా ఇసుకను రీచ్ నుంచి తెచ్చుకునే అవకాశమే ఉండదని ప్రభుత్వం ఇప్పటికీ గుర్తించలేదు. ఉద్దేశపూర్వకంగానే ఈ సమస్యను గుర్తించడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఉచిత ఇసుక పేరుతో కావాల్సిన వారికి ఆజమాయిషీ కట్టబెట్టేందుకే నిబంధనల రూపకల్పన చేశారనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఉచిత ఇసుక



పాలసీ అమల్లోకి వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్లకు వాటి అమలు బాధ్యత అప్పగించారు. జిల్లా కలెక్టర్లు తమ కింద పనిచేసే జేసీలు, మైనింగ్ సిబ్బందిపై ఆధారపడటం తప్ప క్షేత్ర స్థాయిలో పరిస్థితుల్ని, మార్కెట్ మాఫియాల గురించి ఆలోచించలేదు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల చెల్లింపుకు విధివిధానాలు, కరెంట్ అకౌంట్ల నిర్వహణ,సీనరేజీ వసూళ్ళపై శ్రద్ధ పెట్టలేదు. దీంతో ఇప్పటికే ఇసుక వ్యాపారంలో ఆరితేరిన సిండికేట్లు మైనింగ్ సిబ్బందితో కుమ్మక్కై దందా మొదలు పెట్టేశాయి.మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన ఇసుక అని చెబుతున్నా స్థానికంగా పట్టున్న వారికే మొదటి ప్రాధాన్యత దక్కుతోంది. ఇసుక తరలింపు కోసం వెళ్లే టిప్పర్లకు రోజుల తరబడి నిరీక్షణ తప్పడం లేదు. ఒక టిప్పర్‌లో 20టన్నులు తరలిస్తే దానిని నాలుగు ట్రాక్టర్లుగా విక్రయించుకోవచ్చు. ఈ క్రమంలో ఒక్కో లోడ్‌కు మూడ్రోజుల సమయం పడుతోందని గొల్లపూడికి చెందిన ఓ బిల్డింగ్ మెటిరియల్ సప్లయర్ చెప్పాడు. మూడ్రోజుల పాటు లారీ కిరాయి, డ్రైవర్ జీతభత్యాలు, డ్రైవర్ బేటా, డీజిల్ ఖర్చు కలుపుకుంటే తాము వసూలు చేసే ధర న్యాయమైనదేనని చెబుతున్నారు.ప్రభుత్వ పాలసీలో ఇసుక ఉచితం అని ఉన్నా సామాన్య ప్రజలు ట్రాక్టర్లు, టిప్పర్లను ఎక్కడి నుంచి తెచ్చుకోగలరని దళారులు చెబుతున్నారు. ఇసుక ధర తగ్గాలంటే రీచ్‌లలలో వసూళ్లు తగ్గి లోడింగ్ వీలైనంత తక్కువ సమయంలో పూర్తి చేయడం ఒక్కటే పరిష్కారమని చెబుతున్నారు. గత ఏడాది కాలంగా ఉన్న ధరలే ప్రస్తుతం కూడా కొనసాగుతున్నాయని.. మే, జూన్ నెలలో మాత్రమే కాస్త పెరిగాయని, పాత ధరలకు ఇప్పుడున్న ధరలకు తేడా లేదని విజయవాడ నిడమానూరుకు చెందిన మరో సప్లయర్ చెప్పాడు.

ఏపీలో ప్రభుత్వం మారేనాటికి 84లక్షల మెట్రిక్ క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని దానిని మొత్తం టీడీపీ నాయకులు కాజేశారని ఇటీవల వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆరోపించారు. టీడీపీ కొత్త పాలసీ ప్రారంభించే నాటికి 43లక్షల క్యూబిక్ మీటర్లు మాత్రమే నిల్వలు ఉన్నాయని చంద్రబాబు చెబుతున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో కానీ జనానికి మాత్రం ఇసుక తక్కువ ధరకు దొరకడం లేదు.ఆన్‌లైన్‌లో విక్రయించే ఇసుకను నేరుగా ఎవరైనా ఆంక్షలు లేకుండా బుక్ చేసుకునే సదుపాయం కల్పించాలి. రవాణా ఛార్జీలను ప్రభుత్వమే నిర్ణయించాలి. స్టాక్ పాయింట్ లేదా రీచ్ నుంచి ఎంత దూరానికి ఎంత చెల్లించాలనే ధరను పట్టణాలు, మునిసిపాలిటీలు, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల వారీగా ధరలను నిర్ణయించాలి.

ఇసుక బుక్ చేసుకున్న తర్వాత గరిష్టంగా 24 గంటల్లోగా డెలివరీ జరిగేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇసుక తరలింపులో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా నియంత్రించాలి.

ఇసుకను అధిక ధరలకు విక్రయించినా, అక్రమంగా నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు, జరిమానాలు విధించడంతో పాటు వాటిని సక్రమంగా పాటించాలి.

పట్టణాలు, కార్పొరేషన్లకు సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాల్లో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయడం ద్వారా రవాణా భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

ఆన్‌లైన్‌లో ఇసుకను పొందే వ్యవస్థ మీద పక్కాగా నిఘా ఉంచాలి. ఎవరైనా స్వేచ్ఛగా ఇసుకను పొందే అవకాశం కల్పిస్తూనే దానిని దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారనే నిబంధనను బుకింగ్ సమయంలోనే స్పష్టం చేయాలి.స్టాక్ పాయింట్లలో గుత్తాధిపత్యం లేకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద పోలీసుల ఆధ్వర్యంలో నడిపే ప్రీపెయిడ్ ఆటో వ్యవస్థల తరహాలో టోకెన్ డెలివరీ మెకానిజం ఏర్పాటు చేయాలి.ఇసుక రవాణా ద్వారా దళారులు లబ్ది పొందకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే మార్గంగా ఉపయోగిస్తే ఎక్కువ మందికి లబ్ది కలుగుతుంది. ఇసుక విక్రయాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రాకపోగా, అప్రతిష్ట మాత్రం తప్పడం లేదు. దీనిపై దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే ఉచిత ఇసుక ప్రహసనంగా మారే ప్రమాదం ఉంటుంది.

# కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం

## ప్రాధాన్యాలు, లక్ష్యాలు పై యాక్షన్ ప్లాన్

విజయవాడ, ఆగస్టు 2, ఆగస్ట్ 5, 6 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కలెక్టర్ల సమావేశం జరగనుంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా జరగనున్న ఈ సమావేశం ఈనెల 5వ తేది ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. రెండో రోజు ఆరో తేదీ కలెక్టర్లతోపాటు పోలీస్ సూపరిండెంట్‌లను కలిపి అడ్రస్ చేయనుంది సర్కార్. ప్రభుత్వ ప్రాధాన్యాలు, లక్ష్యాలు వివరించే ఈ కీలక సమావేశానికి కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా కలెక్టర్లతో సమావేశం అవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ప్రభుత్వ ప్రాధాన్యాలతో పాటు లక్ష్యాలను వివరించి వాటిని చేరేందుకు అవసరమైన మెకానిజంపై చర్చించే కీలక సమావేశం ఇది. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలన్న.. లబ్ధిదారులకు వాటిని సకాలంలో చెల్లించాలన్నా.. ప్రభుత్వ యంత్రాంగ పనితీరే కీలకం. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నిర్లిప్తంగా, నిర్వీర్యంగా మారాయని భావిస్తున్న కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు అధికారుల్లో వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పదేపదే చెప్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ ఉద్దేశాన్ని కూడా వెల్లడిస్తూ అధికారులు పనిచేయాల్సిన విధానాన్ని స్పష్టం చేయనుంది ప్రభుత్వం.వివిధ శాఖల వారీగా సమీక్షలతో పాటు గత ప్రభుత్వ హయంలో జిల్లాల్లో భూములు, గనులు ఇసుక, సహజ వనరుల దోపిడీపైనా ఈ సమావేశంలో కీలకంగా చర్చించనున్నారు సీఎం చంద్రబాబు. రాష్ట్ర ప్రభుత్వం సహజంగా ప్రాధాన్యాంశాలుగా తీసుకునే విద్య వైద్యం సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలలో అధికారుల పాత్ర పెరగాలని మరింత బాధ్యతగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూటిగా చెప్పే అవకాశం కూడా ఉన్నట్టు అధికారి వర్గాలు చెబుతున్నాయి. ఆయా అంశాలపై కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. పౌర సేవలు, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై కలెక్టర్ కాన్ఫరెన్స్ లో తమ వైఖరిని వెల్లడించనున్నారు సీఎం. రాష్ట్రంలో శాంతి భద్రతలపైనా ఫోకస్ చేయనున్నారు చంద్రబాబు. రెండో రోజు సమావేశంలో కలెక్టర్ల, ఎస్పీలతో జిల్లాల్లో శాంతి భద్రతలు, గంజాయి సాగు, అమ్మకాలపై కట్టడి వంటి అంశాలపై చర్చించి, భవిష్యత్ దిశానిర్దేశం చేయనున్నారు.ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 50 రోజుల పూర్తి కావడం, ఇప్పటికే ఆయా ప్రభుత్వ విభాగాల ముఖ్య కార్యదర్శి తోపాటు విభాగాధిపతులు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు వరకు బదిలీలన్నీ దాదాపుగా పూర్తి కావడం.. పరిపాలన గాడిలో పడుతున్న క్రమంలో పాలనపై మరింత పట్టు బిగించే విధంగా చంద్రబాబు అధికారులకు దిశా నిర్దేశం చేయబోతున్నారు. పథకాలలో కీలక పాత్ర లక్ష్యాలు సాధించాలన్న సరికొత్త విధానాలని అమలు చేయాలన్నా, ముందుకు రావాల్సింది ముందుగా కలెక్టర్‌లే. ఇలాంటి కీలకమైన ఈ సమావేశాన్ని మరింత ఉత్పాదకంగా ముందుకు తీసుకెళ్లాలన్న స్ట్రాటజీతో ముఖ్యమంత్రి సన్నద్ధమవుతున్నట్టు సమాచారం.ఇందుకు సంబంధించి ఈనెల 5, 6 తేదీల్లో రెండు రోజుల పాటు రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో కలెక్టర్ల సమావేశాన్ని నిర్వహించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా తెలిపారు. ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు.ఈసందర్భంగా సిసోడియా మాట్లాడుతూ జిల్లా కలక్టర్ల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని, మొదటి రోజు కలక్టర్లతో, రెండవ రోజు కలెక్టర్లు, ఎస్పీలతో కలిసి సంయుక్త సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. 5వతేదీ ఉదయం 10గం.ల నుండి 11 గం.ల వరకూ కలెక్టర్ల సమావేశ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రెండు రోజుల్లోను ఉదయం 10గం.ల నుండి సా.6గం.ల వరకూ కలెక్టర్ల సమావేశం ఉంటుందని స్పెషల్ సీఎస్ సిసోడియా పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ల సమావేశానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులకు స్పెషల్ సిఎస్ ఆర్‌పీ సిసోడియా ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశానికి హాజరయ్యే కలెక్టర్లు, ఎస్పీలకు తగిన రవాణా, వసతి వంటి ఏర్పాట్లు చూడాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనను ఆదేశించారు. అలాగే కలెక్టర్ల సమావేశం నిర్వహణకు అవసరమైన వివిధ సహాయ సిబ్బందిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు. అదే విధంగా భద్రత,అగ్నిమాపక సంబంధిత భద్రతా చర్యలను గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, సచివాలయ ఎస్పీఎఫ్ అధికారులు చూడాలని చెప్పారు.కలెక్టర్ల సమావేశానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, శాఖాధిపతులకు ఆహ్వానాలు పంపే ఏర్పాట్లను సాధారణ పరిపాలన శాఖ చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా చెప్పారు. అదే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఆడియో వీడియో సిస్టమ్, మీడియా కవరేజ్,మినిట్స్ రికార్డు వంటి అంశాలకు సంబంధించి ఐటి అండ్ సి, ప్రణాళిక, ఐ అండ్ పిఆర్, సిఆర్డిఏ విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిసోడియా ఆదేశించారు.

# జనసేన ఎమ్మెల్యేలే ఆన్ డ్యూటీ

విజయవాడ, ఆగస్టు 2, (న్యూస్ పల్స్) ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది జనసేన. పోటీ చేసిన 21 స్థానాల్లో గెలిచింది ఆ పార్టీ. దేశ రాజకీయాల్లోనే సంచలనం సృష్టించింది. పార్టీ ఆవిర్భవించి సుదీర్ఘకాలం అవుతున్నా సరైన విజయం దక్కలేదు. 2019 ఎన్నికల్లో పవన్ పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారు.దీంతో పరిస్థితి మరింత దిగజారింది. రాజకీయ ప్రత్యర్థుల హేళనకు,అవమానాలకు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా సరే గత ఐదేళ్లుగా పార్టీని నిర్మాణాత్మకంగా నడిపి అధికారంలోకి తీసుకు రాగలిగారు పవన్.అయితే ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని భావిస్తున్నారు.అందులో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రకటించారు. ఇందుకు ప్రత్యేకమైన షెడ్యూల్ కూడా విడుదల చేశారు. నేటి నుంచి జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉండి ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్థనలు స్వీకరించనున్నారు. నెలలో కనీసం రెండు రోజులపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండాల్సిందేనని పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆదేశాలు కూడా ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కార మార్గం చూపించాలని కూడా సూచించారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం తో పాటు ఆరు కీలక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ప్రజా దర్బార్ కు ప్రాధాన్యమిచ్చారు. పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటికి పరిష్కార మార్గం చూపించారు. ప్రజల నుంచి సంతృప్తి రావడంతో ప్రజా దర్బార్ ను కొనసాగించాలని నిర్ణయించారు. అయితే తాను ఒక్కడినే చేస్తే సరిపోదని..పార్టీ ఎమ్మెల్యేలకు,ఎంపీలకు భాగస్వామ్యం కల్పిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుందని పవన్ భావిస్తున్నారు. అందుకే కీలక ఆదేశాలు ఇచ్చారు.ఈ వినతుల స్వీకరణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు పవన్. రెండు రోజులు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# అయినా... ఇంకా మారలేదా...

## జగన్ తీరుపై సొంత పార్టీలో గుసగుసలు

విజయవాడ, ఆగస్టు 2, వైఎస్ జగన్ ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత కూడా మారలేదన్నది అర్థమవుతుంది. ఎదుటి పార్టీలు చేసే విమర్శలకు తగినట్లుగానే ఆయన అదే పంథాను కొనసాగిస్తున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు వ్యవహరించిన తీరును ఆయన కొనసాగిస్తున్నారు. కనీసం ప్రజలు ఏమనుకుంటారోనన్న స్పృహ కూడా లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు ఎవరూ బహిరంగంగా తప్పుపట్టరు. అదే ఇప్పుడు ఓడిపోయిన తర్వాత అదే రకమైన నిర్ణయాలు తీసుకుంటే మాత్రం ఖచ్చితంగా సొంత పార్టీ నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. కానీ అదే పట్టనట్లు జగన్ వ్యవహరించడం చూస్తుంటే ఆయన తన తీరును మార్చుకోలేదనే అనిపిస్తుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అందరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలనే ప్రాంతాల వారీగా ఇన్‌ఛార్జులను నియమించారు. వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, అప్పుడు పార్టీలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మిథున్ రెడ్డిలను ప్రాంతాల వారీగా ఇన్‌ఛార్జులుగా నియమించారు. చివరకు ఎన్నికల సమయంలోనూ తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు మిథున్ రెడ్డి, విశాఖ ప్రాంతానికి వైవీ సుబ్బారెడ్డి, కోస్తాంధ్ర ప్రాంతానికి సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబు ఇదే విషయమై నేరుగా విమర్శలు కూడా చేశారు. అందరూ తన సామాజికవర్గానికి చెందిన వారికే పెత్తనం ఇచ్చారంటూ ఆయన ధ్వజమెత్తారు.తాజాగా విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. అయితే ఇక్కడ వైసీపీ ఈ సీటును గెలుచుకునేంత బలముంది. వైసీపీకి ఆరువందలకు పైగా ఓట్లు ఉండగా, టీడీపీ కూటమికి 250 ఓట్లు మాత్రమే ఉన్నాయి. గట్టిగా పోరాడితే ఎమ్మెల్సీ పదవి దక్కుతుంది. మూడేళ్ల పదవీ కాలం ఉండే ఈ ఎమ్మెల్సీ పదవికి పోటీ బాగానే ఉంది. వంశీకృష్ణ యాదవ్ వైసీపీ ఎమ్మెల్సీగా ఉండి జనసేనలోకి వెళ్లడంతో ఆయన పై అనర్హత వేటు పడటంతో ఈ ఎన్నిక అనివార్యమయింది. టీడీపీ నుంచి గండి బాబ్జీని బరిలోకి దించాలనుకుంటున్నారు. ఇప్పటికే విశాఖ కార్పొరేషన్ నుంచి పన్నెండు మంది కార్పొరేటర్లు టీడీపీలోకి జంప్ అయ్యారు. కొందరు జనసేన వైపు చూస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.ఈ నే?పథ్యంలో మళ్లీ విశాఖ ప్రాంతానికి వైవీ సుబ్బారెడ్డిని పంపించడంతో అక్కడ ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందంటున్నారు. ఉత్తరాంధ్ర వైసీపీలో కాకలు తీరిన నేతలున్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్ నాథ్‌తో పాటు బూడి ముత్యాలనాయుడు వంటి వారు మాత్రమే కాకుండా లోకల్ లీడర్స్ ఉన్నారు. వారికి ఎవరికో ఈ ఎమ్మెల్సీ బాధ్యతను అప్పగిస్తే లోకల్ ఫ్లేవర్ పార్టీలో ఉండే అవకాశాలున్నాయి. కానీ వైవీ సుబ్బారెడ్డి మళ్లీ పెత్తనం చెలాయిస్తున్నారని అధికార పక్షం విమర్శించే అవకాశాలన్నాయి. ఆ ఛాన్స్ జగన్ టీడీపీ కూటమికి ఇచ్చేశారు. ఇలా జగన్ దారుణమైన దెబ్బను రాజకీయంగా చవి చూసినా ఆయన తీరులో మార్పు రాలేదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అంటే అక్కడి నేతలపై నమ్మకం లేకనే వైవీని పంపించారని ఇప్పటికే సోషల్ మీడియాలో కామెంట్స్ వినపడుతున్నాయి.

# సునీతమ్మా... ఎక్కడమ్మా...

అనంతపురం, ఆగస్టు 2, రాయలసీమలో పరిటాల కుటుంబం అంటే తెలుగుదేశం పార్టీ వెన్నంటే ఉంటుంది. పరిటాల రవి ఉన్ననాళ్లు సీమలోని కొన్ని నియోజకవర్గాల్లో ఆయన పార్టీని ఒంటిచేత్తో గెలిపించేవారు. రవి మరణం తర్వాత సునీతమ్మ రాజకీయాల్లోకి వచ్చారు. పరిటాల శ్రీరామ్ యువకుడు కావడంతో ఆయనను పక్కన పెట్టి సునీత నేరుగా రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో రాప్తాడు నుంచి గెలిచిన సునీత చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో పనిచేశారు. పరిటాల కుటుంబం అంటేనే టీడీపీ క్యాడర్ లో ఒకరకమైన ప్రేమ.. అభిమానం. ఎందుకంటే పరిటాల రవి పేరు ఇప్పటికీ అక్కడ మార్మోగుతుంటుంది. ఆయనను అభిమానించే వాళ్లు సునీతమ్మ కుటుంబాన్ని కూడా ఆదరిస్తూ వస్తున్నారు.. ధర్మవరం, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో ఇప్పటికీ పరిటాల కుటుంబానికి గట్టి పట్టు ఉందన్నది కాదనలేని వాస్తవం. 2019 ఎన్నికల్లో రాప్తాడు నుంచి సునీత ఓడిపోయారు. అయితే అదే సమయంలో ధర్మవరం నుంచి వరదాపురం సూరి టీడీపీ?ని వదిలేసి బీజేపీలోకి చేరిపోయారు. దీంతో ధర్మవరం బాధ్యతలను ఎవరికివ్వాలా? అన్న దానిపై ఆలోచించి చివరకు పరిటాల శ్రీరామ్ ను ఇన్‌ఛార్జిగా నియమించారు. రాప్తాడులో సునీత, ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ పార్టీ బాధ్యతలను నెత్తికెత్తుకున్నారు. పార్టీ కష్ట సమయాల్లోనూ వారు పార్టీ జెండాను విడిచిపెట్టలేదు. ఆందోళనలు చేశారు. రోడ్లమీదకు వచ్చారు. కేసులు ఎదుర్కొన్నారు. అయితే 2024 ఎన్నికల్లో ఒకే కుటుంబానికి ఒకే టిక్కెట్ అన్న నినాదంతో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాప్తాడు టిక్కెట్ మాత్రమే పరిటాల కుటుంబానికి ఇచ్చారు. పొత్తులో భాగంగా ధర్మవరం నియోజకవర్గం బీజేపీకి వెళ్లిపోయింది. దీంతో పరిటాల సునీత రాప్తాడు నుంచి పోటీ చేశారు. తిరిగి విజయం సాధించారు. అయితే ఆమెకు ఖచ్చితంగా చంద్రబాబు కేబినెట్ లో చోటు దక్కుతుందని అందరూ అంచనా వేశారు. కానీ అనూహ్యంగా ఆమె పేరు కనిపించకుండా పోవడంతో ఒకింత పరిటాల అనుచరులు అవాక్కయ్యారు. ఎందుకిలా జరిగిందన్న దానిపై వారు పార్టీ అధినేతను నేరుగా అడగకపోయినా.. కొంత ఆరా తీసే ప్రయత్నం చేశారు. కానీ పరిటాల సునీతకు సామాజికవర్గం అడ్డంకిగా మారిందనే అంటున్నారు. అదే జిల్లా నుంచి ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ కు ఆర్థిక మంత్రిగా చేయాలని భావించడంతో పరిటాల సునీతకు మంత్రి పదవి దక్కలేదని అంటున్నారు. ఇద్దరూ కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలే కావడంతో ఆమెను మంత్రివర్గంలోకి తీసుకోలేదని చెప్పినట్లు తెలిసింది. అయితే ఆమె అనుచరులు మాత్రం కొంత అసంతృప్తిగానే ఉన్నారు. తమ నేతకు మంత్రి పదవి ఇవ్వకపోవడంపై గుర్రుగానే ఉన్నారు. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ లు ఇద్దరూ ఇప్పుడు రాప్తాడు నియోజకవర్గానికే పరిమితమయ్యారు. కనీసం అమరావతికి వచ్చి పార్టీ నేతలను కలిసే ప్రయత్నం చేయలేదంటున్నారు. మరి సునీతమ్మను పిలిచి నచ్చ చెప్పేదెవరు? చంద్రబాబు ప్రస్తుతం ఉన్న బిజీలో ఆమెకు ప్రయారిటీ ఇస్తారా? లేదా? అన్నది నేడు మడకశిర పర్యటనలో తేలనుంది.




## ఆగస్టు నెల స్కూలు కాంప్లెక్స్ తేదీ మార్చండి-ఆప్టా



కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 02 విభారె న్యూస్..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎస్. సి. ఈ. ఆర్. టీ. వారు 2024- 25 విద్యా సంవత్సరానికి గాను అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసి ఉన్నారు. క్యాలెండర్ ప్రకారము ఆగస్టు నెలలో 16 (శుక్ర వారం)మరియు 17 (శని వారం)తేదీలలో స్కూల్ కాంప్లెక్స్ లు నిర్వహించమని సూచించి ఉన్నారు.కానీ ఆగస్టు 16వ తేదీ హిందూ మహిళలకు అత్యంత ప్రాధాన్యమైన వరలక్ష్మీ వ్రతం కావున చాలామంది మహిళా ఉపాధ్యాయిని లను దృష్టిలో ఉంచుకొని 16వ తేదీన ఆప్షన్ హాలిడే గా ప్రకటించడం అయినది, ఎస్ సి ఈ ఆర్టీ వారు విడుదల చేసిన వార్షిక క్యాలెండర్ చూసి మహిళ ఉపాద్యాయులు ఆందోళనకు గురి అవుతున్నారు.కావున స్కూల్ కాంప్లెక్స్ తేదీని 16 (శుక్ర వారం)ఆగస్టు కాకుండా 19 ఆగస్టు (సోమవారం)మార్పు చేయగలరని ఏ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షుడు గణపతి రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి మరియు విద్యా శాఖ ఉన్నత అధికారులకు లేఖ ద్వారా వినతి చేయటం జరిగింది.

## ఆషాఢ మాసం సందర్భంగా మహా గౌరీ అమ్మవారికి శాకాంబరీ అలంకరణ..



కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 02 విభారె న్యూస్..శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా మహా గౌరీ అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించి షోడశోపచార పూజ,శ్రీదేవి ఖడ్గమాల,లలితా సహస్రనామ,లలిత త్రిశతి పూర్వక లక్షకుంకుమ అర్చనలు శుక్రవారం సందర్భంగా రాహుకాల దీప దుర్గా పూజలు చేయబడినవి, మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్ర సందర్భంగా శ్రీ గౌరీ శంకర స్వామి వారికి ప్రాత:కాలంలో పంచామృత అభిషేకములు సామూహిక అన్నా అర్చనలు, కుంకుమార్చలు విశేషముగా జరిగినవి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మహా గౌరీ సమేత గౌరీ శంకరుల కృపకు పాత్రులు అయ్యారు, శివలింగం ఎల్లమ్మ దంపతులు వాళ్ళ అమ్మాయి జ్యోతితో తులాభారం సమర్పణ చేయడం జరిగింది. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించినారు.

## 5 సెంట్ల నారు మడికి 2కేజీ ల ఎరవు మందు

### ఇ.ప్రసాద రావు మండలం వ్యవసాయ అధికారి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02-5 సెంట్ల వరిమడికి 2 కేజీల ఎరువు మందు సరిపోతాదని నంద్యాల మండలం వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మునగాల మరియు రాయమలుపురం గ్రామాల రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి స్థానిక రైతులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు తో కలసి వరి నారుమడులని సందర్శించారు. ఇ. ప్రసాద రావు మాట్లాడుతూ ప్రతి రైతు 5 సెంట్ల నారు మడికి 2కేజీ ల నత్రజని, ఒక కేజీ భాస్వరం, ఒక కేజీ పొటాషియం ఎరువులను వాడాలని, అలాగే 2గ్రాముల జింకు ను ఒక లీటర్ కి కలిపి పిచికారీ చేయడం వల్ల జింకు లోపం నివారించొచ్చు . అలాగే 160 గ్రాముల కార్బోఫురాన్ గుళికలు వాడడం వలన కాండము తొలచు పురుగును నివారించొచ్చు అని అన్నారు .



## ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో రన్ వే ఎక్స్టెన్షన్, నైట్ ల్యాండింగ్ కు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





విభారే న్యూస్.కర్నూలు, ఆగస్టు 02:- ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో రన్ వే ఎక్స్టెన్షన్, విమానాలు రాత్రి సమయంలో ల్యాండ్ అయ్యేందుకు వీలుగా రన్ వే లో కల్పించాల్సిన సౌకర్యాలు, కావలసిన నిధుల వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎయిర్పోర్ట్ డైరక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం ఓర్వకల్ ఎయిర్పోర్ట్ లోని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఛాంబర్ లో రన్ వే ఎక్స్టెన్షన్, నైట్ ల్యాండింగ్, ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ అంశాల పై ఎయిర్పోర్ట్ డైరెక్టర్ తో, ఇండస్ట్రియల్ అధికారులతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ ను పరిశీలించారు.. అనంతరం రన్ వే ఎక్స్టెన్షన్ ఎక్కడ నుండి ఎంతవరకు కావాలి? ఏ లొకేషన్ లో కావాలి ? అనే వివరాలను ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు..అనంతరం అధికారులతో సమావేశం అయి ఈ అంశంపై చర్చించారు.. ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ భూసేకరణ, అప్రోచ్ రోడ్ల ఏర్పాటు పై అధికారులతో చర్చించిన జిల్లా కలెక్టర్ ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ అంశంపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.. సంబంధించిన మ్యాప్ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుకు సంబంధించిన వివరాలను జోనల్ మేనేజర్ ని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు..ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ కి ప్రత్యామ్నాయ అప్రోచ్ రోడ్లు ఏర్పాటు, భూసేకరణ పై అధికారులతో చర్చించారు...ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ కి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎయిర్పోర్ట్ డైరక్టర్ విద్యాసాగర్, ఏ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఓర్వకల్లు తహసిల్దార్ వెంకటరమణ, ఎంపిడిఓ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వంగలి సంఘటన చాలా బాధకరం

### సంతాపం తెలిపిన ఎంపీ. బైరెడ్డి శబరి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02-నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చినవంగలిలో తీవ్ర విషాదం చోటు చేసుకుందని, ఈ విషాద సంఘటన అందరిని కలిసివేస్తోందని, ప్రసన్న చదువు బాధ్యత పూర్తిగా తాను తీసుకొని ఆ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు . బైరెడ్డి శబరి తెలిపారు.శుక్రవారం ఎంపీ శబరి మాట్లాడుతూ చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలో మట్టిమిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడడం చాలా బాధేస్తోందని అన్నారు. చిన్నవంగలి గ్రామానికి చెందిన గురుశేఖర్‌రెడ్డి (45), దస్తగిరమ్మ (38) దంపతులు ఉండగా, వారి ఇద్దరు కుమార్తెలైన పవిత్ర (16), గురులక్ష్మి(10)లు ఉన్నట్లు సమాచారం అందిందన్నారు.కుటుంబంలో మొత్తం ఐదుగురు సభ్యులు ఉండగా, రెండో కుమార్తె ప్రసన్న కడప జిల్లా ప్రొద్దుటూరు ఉషోదయ పాఠశాలలో చదువుతున్నట్లు సమాచారం ఉందని ఈ తీవ్ర విషాద ఘటన నిన్న (గురువారం) అర్ధరాత్రి సమయంలో జరిగినట్లు తెలుస్తోందని, శుక్రవారం తెల్లవారుజామున ఈ విషయాన్ని గమనించిన స్థానికులు శిథిలాలను తొలగించి చూడగా అప్పటికే నలుగురు మృతి చెందడం, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం కలిసివేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం అందించేందుకు కృషి చేస్తూ 10 వ తరగతి చదువుతున్న ప్రసన్న ఉన్నత చదువుల పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని ఎంపీ శబరి తెలిపారు.

## ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే .....

### జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02-నంద్యాల జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తు వారి యొక్క సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం పోలీసుల సమస్యల పరిష్కారం కొరకు పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవియన్స్ డే) ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా నేడు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు మరియు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది సమస్యల గురించి ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు, సస్పెన్షన్ నుండి విధులకు మొదలగు సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సంభందిత అధికారులకు ఆదేశాలిచ్చి సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు స్పెషల్ బ్రాంచ్ డి ఎస్పి జే వి సంతోష్, ఇన్స్పెక్టర్లు జయరాములు ,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## ప్రతి శుక్రవారం.. శుభ్రతాదినం

### డాక్టర్ అంకిరెడ్డి అసిస్టెంట్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02- దోమలలార్వాను నిర్మూలించేందుకుప్రజలు తప్పనిసరిగా ప్రతి శుక్రవారం శుభ్రతాదినం (డ్రై డే)గాపాటించాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి పేర్కొన్నారు . నంద్యాల పట్టణంలోపలు వార్డుల్లో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు ఏఎన్ఎంలు.ఆశా వర్కర్ల నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. లార్వా ఉత్పత్తికికారణమయ్యే వాడకపునీరు, నిల్వనీటిని ఎప్పటికప్పుడు పారబోయడంతోపాటు, పాత్రలు, టైర్లు, కొబ్బరిబొండాలు, పూలతొట్లు, పనికిరానిసామగ్రి లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు

## ఫిర్యాదులకు 9154987020

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02-జిల్లా ప్రజలు ,(సెంట్రల్ కంప్లైంట్ సెల్), (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కు సంబంధించిన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి, శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నెంబర్ కు ఫోన్ చేయవచ్చు మరియు మీయొక్కసమస్యలకుసంబంధించినసమాచారం తెలియజేయవచ్చును .అలాగే ఆన్లైన్ మోసాలకు సంబంధించి, జాబ్ ఇప్పిస్తామని మోసం చేసిన, బిట్ కాయిన్స్ సంబంధించి, లోన్ యాప్లలో మోసపోయిన, మరి ఏ ఇతర సైబర్ మోసాలకు గురైన వారు మొదటగా 1930 నెంబర్ కు లేదా సైబర్ క్రైం ప్రభుత్వ వెబ్సైట్లో గాని, జిల్లా సైబర్ క్రైమ్ ఆఫీస్ ను గాని సంప్రదించవచ్చునని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## దివ్యాంగుల కు నిత్యవసర సరుకులు పంపిణి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02-నంద్యాల పట్టణంలో శుక్రవారం స్థానిక గిరినాథ్ సెంటర్ యందు రాయలసీమ వికలాంగుల సేవాసమితి కార్యాలయంలో దివ్యాంగుల అధ్యక్షులు, అడ్వకేట్ బాల సుబ్బయ్య ఆధ్వర్యంలో 13 వ వార్డ్ కౌన్సిలర్ కాల్వ సరస్వతి కాల్వ నాగరాజు దంపతుల మనువరాలు కర్నాటి మితాలి 5 వ పుట్టిన రోజు పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు కర్నాటి చాణిక్య ప్రియంక దంపతులు 20 మంది దివ్యాంగుల కుటుంబలకు నెలకు సరిపడా నిత్యఅవసర సరుకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కర్నాటి చాణిక్య మాట్లాడుతూ దివ్యాంగుల ప్రతి సంవత్సరము ఈలాంటి సేవ కార్యక్రమలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమనికి అర్ వీ ఎస్ ఎస్ అధ్యక్షులు బాలసుబ్బయ్య, ఉపాధ్యక్షులు కె సి సంజీవ రాయుడు, ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు, జాయింట్ సెకరేట్రి చంద్రయ్య గౌడు, ఖాజా వలి ఖాన్, రవి తిరుపమ్, అంజి, జైలన్ తదితరులు పాల్గొన్నారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**